


పోలేరమ్మ ఆలయ వార్షికోత్సవం

ఫిరంగిపురం: తూర్పుబజారులోని పోలేరమ్మ ఆలయ వార్షికోత్సవం మంగళవారం నిర్వహించారు. ఉదయాన్నే పంచామృతాలతో అభిషేకాలు చేశారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం మంగళవారం 505.10 అడుగుల వద్ద ఉంది. ఎస్‌ఎల్‌బీసీకి 800 క్యూసెక్కులు విడుదలవుతోంది.

ఘనంగా హరిద్ర శృంగారార్చన



పిట్టలవానిపాలెం: చందోలులోని శ్రీ బగళాముఖి అమ్మవారి దేవాలయంలో మంగళవారం హరిద్ర శృంగారార్చన వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ వారిని మహా గౌరీ దేవిగా అలంకరించారు.

న్యూస్‌రీల్

సంక్షేమ పథకాలే ప్రచారాస్త్రాలు

వైఎస్సార్ సీపీ బాపట్ల ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్



కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి సురేష్

యద్దనపూడి: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని బాపట్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్ సూచించారు. మండలంలోని జాగర్లమూడిలో మంగళవారం వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలే ప్రచారాస్త్రాలుగా ప్రజల్లోకి వెళ్లాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ప్రతిపక్ష పార్టీల తప్పుడు ప్రచారాల్ని తిప్పికొడుతూ, పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు. చిన్న చిన్న భేదాభిప్రాయాల్ని పక్కనపెట్టి మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత అందరిపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటరీ జిల్లా కార్యదర్శి తమ్మా అమ్మిరెడ్డి, సర్పంచ్ తమ్మలూరి ఎమ్మెలమ్మ, నియోజకవర్గ ఎస్సీ సెల్ కన్వీనర్ పాలెపోగు రాంబాబు, నక్కా పోతిరెడ్డి, అట్లూరి లక్ష్మీనారాయణరెడ్డి, మానుగొండ శ్రీనివాసరెడ్డి, గాదె ఉమారెడ్డి, ఆళ్ల పానకాలరెడ్డి, మున్నంగి వంశీధర్‌రెడ్డి, తమ్మా వెంకటరెడ్డి, వనుకూరి నారపరెడ్డి, తమ్మలూరి కోటయ్య, ముసులూరి నాగేశ్వరావు, తమ్మలూరి జాను, బొందు బాబు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రం సంపూర్ణ అభివృద్ధి

మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు నత్తా యోనారాజు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నత్తా యోనారాజు తదితరులు

బాపట్ల టౌన్: సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రం సంపూర్ణ అభివృద్ధి సాధ్యమని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు నత్తా యోనారాజు తెలిపారు. మళ్లీ ఏపీకి సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమం మంగళవారం బాపట్లకు చేరుకుంది. తొలుత పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల లేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఎస్సీలకు రూ. 70 వేల కోట్లు ఇచ్చిన ఘనత వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని తెలిపారు. దీనిపై కరపత్రాలు వేయించి రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పంచుతున్నామని చెప్పారు. మాలలమైన తామంతా జగన్‌తోనే ఉన్నామని తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. 500 ఇళ్లు దాటిన మాల, మాదిగ పల్లెలను ప్రత్యేక పంచాయతీలుగా ప్రకటిస్తామని ఆయన మేనిఫెస్టోలో పెట్టినట్లు చెప్పారు. ప్రత్యేక పంచాయతీలు ఇస్తే మాల, మాదిగల బతుకులు మారతాయన్నారు.విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్న వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డితో తామంతా ఉన్నామని స్పష్టం చేశారు. బాపట్ల పార్లమెంట్ పరిధిలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేలు, ఎంపీ నందిగం సురేష్‌ని గెలిపించి మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేయాలని ప్రజల్ని కోరారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మేడికొండ సునీల్, రాష్ట్ర కార్యదర్శి యాతం సునీల్, మాల మహానాడు యువనాయకులు శ్రీకర్, రాజు, సూర్య, నాని, వెంకటేష్, వినయ్, జనార్దన్, గిరి పాల్గొన్నారు.

రేపు మెగా జాబ్ మేళా

గుంటూరుఎడ్యుకేషన్: సంగడిగుంటలోని గుంటూరు చలమయ్య-కర్పూరపు వెంకట నారాయణ డిగ్రీ కళాశాలలో గురువారం మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల కార్యదర్శి కర్పూరపు రామకృష్ణ ప్రభు తెలిపారు. మంగళవారం కళాశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టెక్ మహీంద్రా, ఐసీఐసీఐ బ్యాంకు, ఇన్నోవ్ సోర్స్ పాల్గొంటున్న జాబ్‌మేళాకు 2022, 2023, 2024 బ్యాచ్‌లకు చెందిన డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు హాజరుకావాలని సూచించారు. ఏ కళాశాలకు చెందిన విద్యార్థులైనా ఉదయం 10 నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు జరిగే జాబ్‌మేళాకు తమ సర్టిఫికెట్లు, ఇతర ధ్రువపత్రాలతో నేరుగా రావాలని తెలిపారు. నిరుద్యోగ యువత జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో కళాశాల కమిటీ సభ్యుడు సూర్యనారాయణ, ప్రిన్సిపాల్ మహంకాళి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రచార పర్వం



సీఎం వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి చేసేదే చెప్తాడు.. చెప్పిందే చేస్తాడని పర్చూరు అసెంబ్లీ వైఎస్సార్ సీపీ అభ్యర్థి యడం బాలాజీ అన్నారు. మండలంలోని చెన్నుబొట్ల వారిపాలెం, శ్యామలవారిపాలెం, గోరంట్ల వారిపాలెం, ఎడారిపల్లి, గర్నెపూడి గ్రామాల్లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. – పర్చూరు



చిన బొంబాయిగా పేరుగాంచిన చీరాలలో వ్యాపారులకు అండగా ఉంటామని వైఎస్సార్ సీపీ అభ్యర్థి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. పట్టణంలోని 16 వార్డులో మంగళవారం ఎన్నికల ప్రచారం చేశారు. వైఎస్సార్ సీపీ హయాంలో జరిగిన అభివృద్ధి పనుల్ని వివరించారు. – చీరాల టౌన్



మండలంలోని తుమ్మలపాలెం, బలుసులపాలెం, ఆరుంబాక, కావూరు గ్రామాల్లో మంగళవారం వైఎస్సార్ సీపీ గెలుపును కాంక్షిస్తూ ఎంపీ మోపిదేవి, రేపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఈవూరి గణేష్‌తో కలసి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజల నుంచి భారీగా స్పందన లభించింది. –చెరుకుపల్లి

చలో.. చలో.. ఆంధ్రా గోవా !

- సాగర తీరం చీరాలకు మణిహారం
- పర్యాటకులకు స్వర్గధామం
- మినీ గోవాగా ప్రసిద్ధి
- పెద్దఎత్తున రిసార్టులు
- వాడరేవు నుంచి పొట్టిసుబ్బయ్యపాలెం వరకు బోటింగ్

చీరాల: ఆంధ్రప్రదేశ్‌కు విశాల సముద్ర తీరం మణిహారంగా నిలుస్తోంది. దేశంలో ఏ రాష్ట్రానికి లేని తీరం మన సొంతం. జిల్లాలోని రేపల్లె, నిజాంపట్నం, బాపట్ల, చీరాల, వేటపాలెం, చినగంజాం మండలాల్లో 76 కిలోమీటర్ల మేర సముద్ర తీర ప్రాంతం ఉంది. రేపల్లెలోని లంకెనవాలిపల్లిదిబ్బ నుంచి చినగంజాం మండలం ఏటిమొగ వరకు విస్తరించి ఉంది.గత పాలకుల నిర్లక్ష్యంతో తీరం అభివృద్ధికి నోచుకోలేదు. కనీస సదుపాయాలు కల్పించి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలన్న ఊసే లేదు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చీరాల తీర ప్రాంతంపై దృష్టి పెట్టింది. ఒకటి రెండు కాదు పదుల సంఖ్యలో ఫిషింగ్ హార్బర్లు, జెట్టీలు, ఓడరేవుల్ని పెద్దఎత్తున అభివృద్ధి చేసింది. వాడరేవు తీరం జెట్ స్పీడ్‌తో అభివృద్ధిలో పరుగు పెడుతోంది. వారాంతపు సెలవుల్లో పర్యాటకులు ఆహ్లాదకరంగా గడిపేందుకు గోవాను ఎంచుకుంటారు. అయితే, కొంతకాలం నుంచి అందుకు భిన్నంగా వివిధ ప్రాంతాల నుంచి చీరాల తీరానికి పర్యాటకులు పోటెత్తుతున్నారు.

సముద్రంలో బోటింగ్‌కు అనుమతులు

సాధారణంగా సముద్రంలో బోటింగ్ చేయాలంటే గోవా వెళ్లాల్సిందే. స్పీడ్ బోట్, బనానా రైడ్, పారాచూట్ రైడ్, వాటర్ స్పోర్ట్స్‌లు అక్కడే అందుబాటులో ఉంటాయి. అయితే, తీరప్రాంతం అభివృద్ధి చెందడంతో పర్యాటక శాఖ వాడరేవు నుంచి పొట్టిసుబ్బయ్యపాలెం వరకు ఈ తరహా బోటింగ్, రైడ్‌లు కొద్దినెలల్లోనే రానున్నాయి. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటుగా ఇతర రాష్ట్రాల నుంచి వాడరేవు తీరానికి పర్యాటకులు అధిక సంఖ్యలో వస్తుండటంతో తీర ప్రాంతంలో వసతులు, అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయనున్నారు. బోటింగ్‌కు అనుమతులు రావడంతో స్థానిక యువతకు



పర్యాటకులతో నిండిన తీరం

ఉపాధితో పాటు పర్యాటకులకు ఆనందం రెట్టింపు కానుంది.

హార్బర్‌తో ఆర్థికాభివృద్ధి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో సాగర్‌మాల ఫేజ్–2లో భాగంగా రూ.417.55 కోట్లతో టెండర్లకు ఆహ్వానించగా మ్యారీ టైప్ బోట్ ప్రాజెక్టు ఏజెన్సీ వాడరేవులో ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి టెండర్లను దక్కించుకుంది. ప్రస్తుతం 52 ఎకరాలు అవసరం ఉండగా 15.67 ఎకరాల వరకు స్థలాన్ని రెవెన్యూ శాఖ అప్పగించింది. మరో 35.77 ఎకరాలు ప్రతిపాదనలో ఉన్నాయి. మిగిలిన భూమిని కూడా భూసేకరణ ద్వారా తీసుకుని నెలల వ్యవధిలో హార్బర్ పనులు పూర్తి చేసేందుకు మత్స్యశాఖ అధికారులు చేపట్టారు. ఒంగోలు, నెల్లూరు, నిజాంపట్నానికి చెందిన బోట్లు వాడరేవు హార్బర్‌కు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది. హార్బర్ నిర్మాణం పూర్తయితే మత్స్యకార మహిళలకు సైతం సమృద్ధిగా జీవనోపాధి లభిస్తుంది.

భద్రత కోసం పోలీస్ పోస్టులు

పర్యాటకుల భద్రత కోసం పోలీస్ పోస్టులను బాపట్లలోని సూర్యలంక, చీరాల నియోజకవర్గంలో రామాపురం, కఠారివారిపాలెం, వాడరేవు ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. సిబ్బందికి ప్రత్యేకంగా జాకెట్లు, సామగ్రి, మైకు, ఫస్ట్ ఎయిడ్ బాక్సులుతో పాటు ప్రత్యేకంగా 108 అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచారు. పోలీస్ పోస్టులు 24 గంటలు పనిచేస్తాయి. మూడు షిఫ్టుల్లో సిబ్బంది పనిచేస్తారు. ఒడ్డున ఉండి సముద్రంలో లోతు ప్రాంతంలోకి వెళ్లవద్దని పర్యాటకులను హెచ్చరిస్తారు. పొరపాటున వెళ్తే అందుబాటులో ఉన్న వీరు వారిని వెంటనే రక్షిస్తారు.

నేషనల్ హైవేతో పర్యాటక రంగానికి ఊపు

రోడ్డు నిర్మాణానికి కేంద్రం ఆమోదముద్ర వేసి రూ.880 కోట్లు మంజూరు చేసింది. దీంతో రోడ్డు నిర్మాణ పనులకు అవసరమైన ప్రక్రియను అధికారులు చేపట్టారు. వాడరేవు నుంచి ఈపూరుపాలెం మీదుగా కారంచేడు–పర్చూరు మధ్య 18వ కిలోమీటరు వరకు పూర్తిగా కొత్త రహదారిని నిర్మిస్తున్నారు. చిలకలూరిపేట నుంచి అద్దంకి–నార్కెట్‌పల్లి రహదారిలో నకరికల్లు వరకు నాలుగు లైన్లుగా, వాడరేవు నుంచి చిలకలూరిపేట వరకు రెండు లైన్లుగా విస్తరించున్నారు. కేంద్రం నిధులు మంజూరు చేయడమే కాకుండా భూసేకరణకు త్వరితగతిన అడుగులు వేయడంతో రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం కానున్నాయి. దీంతో పర్యాటకులు తీరానికి రావడానికి మార్గం సుగమం అవుతుంది.

వస్త్ర వ్యాపారం అభివృద్ధి

తీర ప్రాంతానికి వచ్చే పర్యాటకులతో ఆహ్లాదంగా గడపంతో పాటు చినబొంబాయిగా పేరుగాంచిన చీరాలలో వస్త్ర వ్యాపారం కూడా జోరుగా సాగుతోంది. వారాంతపు సెలవులతో పాటు హైదరాబాద్, మహారాష్ట్ర, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు చెందిన పర్యాటకులు చీరాల వాడరేవు తీరానికి వస్తున్నారు. వస్త్రాలు కొనుగోలు చేస్తుండటంతో వ్యాపారం కూడా పుంజుకుంది.

రిసార్టులు హౌస్‌ఫుల్

రాష్ట్రంలో ఆధునిక హంగులతో పలుచోట్ల రిసార్టులు ఉన్నప్పటికీ, తీర ప్రాంతాల్లో తాకిడి ఎక్కువగా ఉంది. రూంలు దొరకడం కష్టంగా ఉందంటే వచ్చే పర్యాటకుల తాకిడిని అర్థం చేసుకోవచ్చు. రూం దొరకాలంటే పెద్దఎత్తున సిఫార్సులు చేయాల్సిన పరిస్థితి. దీంతో పాటు తీరం ఒడ్డునే స్థిర నివాసానికి రాజకీయ నాయకులు, వ్యాపారులు, సినీ రంగానికి చెందిన హీరోలు, ఎన్‌ఆర్‌ఐలు విల్లాలు కొనుగోలు చేస్తున్నారు. వాడరేవు నుంచి పొట్టి సుబ్బయ్యపాలెం వరకు 50 రిసార్టులు ఉన్నాయి. ఇటీవల ఓ ప్రైవేటు రిసార్ట్స్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా



వాడరేవు తీరం వద్ద సీ బ్రీజ్ రిసార్ట్స్

వచ్చిన మంత్రి ఆర్కే రోజా సైతం బాపట్ల జిల్లాలో తీరప్రాంతం పర్యాటక రంగానికి అత్యంత అనుకూలంగా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలాలు గుర్తించి రిసార్టులు నెలకొల్పి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని హామీ



రామాపురం రోడ్డులో రివెరా రిసార్ట్స్

ఇచ్చారు. దీంతో ఈ ప్రాంతం పర్యాటక అభివృద్ధిలో పరుగెడుతోంది. ప్రధానంగా వాడరేవు నుంచి పొట్టిసుబ్బయ్యపాలెం వరకు తీరానికి అతి దగ్గరగా రోడ్డు విస్తరించింది.దీంతో ఇక్కడ భారీగా రిసార్టులు ఏర్పడ్డాయి.

తరలివస్తున్న పర్యాటకులు



రాష్ట్రంలో తీర ప్రాంతంలో చీరాల తీరం అతి వేగంగా అభివృద్ధి చెందుతోంది. గత కొన్నేళ్ల నుంచి పర్యాటకులు గణనీయంగా పెరుగుతున్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు హైద్రాబాద్ వంటి ప్రధాన నగరాలు, ఇతర రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు సెలవు దినాలు, వారాంతపు సెలవుల్లో వాడరేవు, సూర్యలంక బీచ్‌లకు తరలి వస్తున్నారు. దీనికి తోడు హార్బర్‌లతో తీర ప్రాంతం అభివృద్ధి చెందింది. పర్యాటక రంగం వల్ల ఎంతో మందికి ఉపాధి కలిగింది. వాడరేవు–పిడుగురాళ్ల హైవే వల్ల హైదరాబాద్, తెలంగాణ ప్రాంతం నుంచి తీర ప్రాంతానికి వచ్చే పర్యాటకులకు ప్రయాణం చాలా సులువు అయ్యింది.

– కరణం బలరామకృష్ణమూర్తి, ఎమ్మెల్యే

సీఎం జగన్ ప్రత్యేక శ్రద్ధ



చీరాల నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరిగింది. ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ ఉంచి అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. తీర ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.భారీగా ఉన్న రిసార్ట్స్, వాటర్ స్పోర్ట్స్ వంటి సదుపాయాలతో చీరాల కూడా మరో మినీ గోవాగా అభివృద్ధి చెందింది.

– కరణం వెంకటేష్, వైఎస్సార్ సీపీ చీరాల అసెంబ్లీ అభ్యర్థి

బతుకు వేటకు జగనన్న అండాదండ

వలలో ఒక్క చేప చిక్కితే సంబరపడిపోయే జీవితాలు వారివి. కుటుంబాలకు దూరంగా వేట నిమిత్తం రోజుల తరబడి సముద్రంపై జీవన పోరాటం చేసే మత్స్యకారుల జీవితాల్లో మార్పులు తెచ్చింది మాత్రం జగనన్న ప్రభుత్వమే. వారికి అందజేసే భృతి దగ్గరి నుంచి వేటకు ఉపయుక్తమైన యంత్రాలు, వాటికి కావల్సిన ఇంధనం వంటివి కూడా స్వయంగా జగనన్న సారథ్యంలోని యంత్రాంగం అందజేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు తాజాగా ప్రకటించిన వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో కూడా వారి జీవితాలను మరింత సుసంపన్నం చేసేలా రూపొందించడంపై మత్స్యకారులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.



పేరలి డ్రైయిన్‌లో వేటాడుతున్న మత్స్యకారులు

- మత్స్యకారులకు మంచిరోజులు
- జిల్లాలో గతేడాది 12 వేల మందికి మత్స్యకార భృతి
- మోటరైజ్డ్ బోట్లకు రూ.9 సబ్సిడీ చొప్పున నెలకు 300 లీటర్ల డీజిల్
- మత్స్యకార భృతి రూ.10 వేల నుంచి రూ. 20 వేలకు పెంచుతామని మేనిఫెస్టోలో సీఎం జగన్ వెల్లడి
- ఆనందంలో మత్స్యకారులు

బాపట్ల టౌన్: సముద్రంలో ఎగిసిపడే కెరటాలకు ఎదురొడ్డి జీవనం సాగించే మత్స్యకారులకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంచి రోజులొచ్చాయి. వేట నిషేధ భృతి ఒక్కటే కాకుండా చేపల వేటలో మోటరైజ్డ్ బోట్లకు వినియోగించే డీజిల్ సబ్సిడీ పక్కాగా అందిస్తూ గంగపుత్రులకు అండగా నిలిచింది. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే లీటరుకు రూ.9 చొప్పున నెలకు 300 లీటర్లు సబ్సిడీ డీజిల్‌ను అందించే కార్యక్రమానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి



ఈపూరుపాలెం డ్రైయిన్‌లో నిలిపిన పడవలు

శ్రీకారం చుట్టారు. గత టీడీపీ ప్రభుత్వంలో డీజిల్‌పై రూ 6.03 సబ్సిడీ ఉండేది. అది కూడా కొద్ది మందికి, అందులో టీడీపీ అనుకూలంగా ఉన్నవారికే దక్కేది. దాన్ని సీఎం జగన్ తిరగరాశారు. మత్స్యకారులకు జరుగుతున్న అన్యాయాన్ని గమనించి లీటరుకు సబ్సిడీ రూ. 9కు పెంచారు.

మత్స్యకారుల హర్షం

వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు అందించే భృతి గత టీడీపీ ప్రభుత్వం హయాంలో రూ. 4 వేలు మాత్రమే ఉండేది. అది కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేవి కాదు. నిబంధనలను సాకుగా చూపి సగానికి మాత్రమే అందించేవారు. 2019 సీఎంగా ఎన్నికైన వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కరువు భృతిని రూ. 4 వేల నుంచి రూ.10 వేలకు పెంచారు. అర్హతే ప్రామాణికంగా



ఆదర్శనగర్ కమ్యూనిటీ హాల్‌లో గుట్టలుగా వేసిన వలలు

అర్హులైన ప్రతి ఒక్కరికీ రూ. 10 వేల చొప్పున వేట నిషేధ సమయంలో వెంటనే అందించారు. తాజాగా ప్రకటించిన వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోలో వేట నిషేధ సమయంలో అందించే భృతిని రూ. 10 వేల నుంచి 20 వేలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో మత్స్యకారులు వేటకు వెళ్ళి ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 2 లక్షలు ఇచ్చేవారు. వైఎస్. జగన్ సీఎం అయిన తర్వాత ప్రమాద బీమాను రూ. 2 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచారు. వీటితోపాటు 50 ఏళ్లకే పింఛన్ అందించారు. అన్నిరకాలుగా తమకు వెన్నుదన్నుగా నిలిచిన వైఎస్. జగన్‌మోహన్ రెడ్డికి అండగా నిలిచేందుకు మత్స్యకారులు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సీఎం జగన్‌కు రుణపడి ఉంటాం



పాదయాత్రలో భాగంగా మా కష్టాలు, బాధలు చూసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత తీర్చారు. గతంలో రూ. 4 వేలుగా ఉన్న భృతిని రూ. 10 వేలకు పెంచారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ భృతి అందించారు. వీటితోపాటు మా పిల్లలను బడులకు పంపిస్తే మాకు అమ్మఒడి రూపంలో నగదు వేశారు. మా ఆవిడ పొదుపు సంఘంలో ఉంటే గతంలో తీసుకున్న రుణం మొత్తం తిరిగి అకౌంట్‌కు జమ చేశారు. మేమంతా జగన్‌కు రుణపడి ఉంటాం.

– పీతా ఏడుకొండలు, ఆదర్శనగర్

మేమంతా జగన్ వెంటే..



రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన అన్ని పథకాలు మాకు అందుతున్నాయి. మత్స్యకార భృతి కింద మాకు రూ. 10 వేలు వరుసగా నాలుగుసార్లు అందించారు. తాజాగా ప్రకటించిన మేనిఫెస్టోలో దాన్ని రూ. 20 వేలకు పెంచుతానని చెప్పడం చాలా సంతోషంగా ఉంది. మా భవిష్యత్ గురించి ఆలోచిస్తున్న జగన్‌కు మేమంతా అండగా నిలుస్తాం.

–పీతా సుబ్బారావు, ఆదర్శనగర్

అర్హులందరికీ మత్స్యకార భృతి



జిల్లాలో మొత్తం 68 సొసైటీలు ఉన్నాయి. 58 వేల మందికి పైగా మత్స్యకారులు ఉన్నారు. గతేడాది 12,060 మందికి మత్స్యకార భృతి కింద ఒక్కొక్కరికీ రూ. 10 వేల చొప్పున అందించారు. జిల్లాలో 3 వేల బోట్లు ఉన్నాయి. ప్రతి ఒక్కరికీ వేట నిషేధ సమయంలో భృతి ఇస్తున్నారు. వీరితోపాటు సొసైటీలో సభ్యునిగా ఉన్న ప్రతి ఒక్కరికీ 50 ఏళ్లు దాటిన వెంటనే పింఛన్ అందిస్తున్నారు.

– సురేష్, మత్స్యశాఖ జిల్లా అధికారి

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

కారంచేడు, చీరాలలో ఎస్పీ వకుల్ జిందాల్



కారంచేడు వైఎస్‌ఓ హైస్కూల్ వద్ద సూచనలిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

కారంచేడు: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో సమస్యాత్మక ప్రాంతాలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించామని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ఆయన మంగళవారం కారంచేడు పోలీసుస్టేషన్‌ను సందర్శించారు. అనంతరం కాలువ సెంటర్‌లోని యార్లగడ్డ నాయుడమ్మ ఓరియంటెడ్ ఉన్నత పాఠశాల ఆవరణలో పోలింగ్ కేంద్రాల్ని తనిఖీ చేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన సిబ్బందికి సూచనలు చేశారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నియమావళిలో భాగంగా అక్రమ రవాణాలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘాతో పాటు పోలీసు చెక్‌పోస్టులు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేశామని చెప్పారు. కార్యక్రమంలో బాపట్ల డీఎస్పీ మురళీకృష్ణ, చీరాల డీఎస్పీ బి. ప్రసాద్, చీరాల టూటౌన్ సీఐ సోమశేఖర్, మార్టూరు, ఇంకొల్లు సీఐలు కారంచేడు ఎస్‌హెచ్‌ఓ, సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

చీరాల అర్బన్: ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహణే లక్ష్యంగా పటిష్టమైన చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. మంగళవారం టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలు, పేరాలలోని ఏఆర్‌ఎం హైస్కూల్‌ను ఆయన పరిశీలించారు. ఎస్పీ వెంట చీరాల డీఎస్పీ బేతపూడి ప్రసాద్, టూటౌన్ సీఐ కె.సోమశేఖర్, సిబ్బంది ఉన్నారు.

క్లుప్తంగా

ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి
సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు



రేపల్లెరూరల్: ఖైదీలు సత్ప్రవర్తనతో శాంతియుత జీవితాన్ని అవలంబించి సన్మార్గంలో నడవాలని సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు సూచించారు. పట్టణంలోని సబ్ జైల్‌లో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రిమాండ్ ఖైదీలకు మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఇందులో పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ క్షణికావేశంలో చేసిన తప్పిదాలకు వ్యక్తిగతంగానే కాకుండా కుటుంబ పరిరవారం ఇబ్బందులు పడతారన్నారు. పగ, ప్రతీకారం, రాగద్వేషాలను వీడి శాంతికాముకులుగా జీవించాలని సూచించారు. అనంతరం జైలులో ఖైదీలకు అందుతున్న వసతులపై ఆరాతీశారు. కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జీ బీ.రూపశ్రీ, సబ్‌జైలు సూపరింటెండెంట్ ఎం.వెంకటేశ్వరరావు తదిరులు పాల్గొన్నారు.

ఎస్టీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

కారెంపూడి: స్థానిక ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ పి వేణుగోపాలరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతిలో 30, 6వ తరగతిలో 25, 7వ తరగతిలో 07, 8వ తరగతిలో 20, 9వ తరగతిలో 18 ఖాళీలున్నాయని పేర్కొన్నారు. మే నెల 20 లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ, రేషన్ కార్డు జిరాక్స్‌లతో పాఠశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ విజ్ఞప్తి చేశారు. దరఖాస్తులు ఎక్కువగా వస్తే లాటరీ పద్ధతిలో ప్రవేశాలు కల్పిస్తామని పేర్కొన్నారు.

బాలికల గురుకులంలో : అలాగే ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో కూడా ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ వి రమేష్ తెలిపారు. 5వ తరగతిలో 25, 6వ తరగతిలో 26, 7వ తరగతిలో 11, 8వ తరగతిలో 04, 9వ తరగతిలో 10 ఖాళీలున్నాయని పేర్కొన్నారు. కుల ధృవీకరణ, రేషన్ కార్డు, ఆధార్ కార్డుతో పాఠశాలకు వచ్చి మే 20 లోపు దరఖాస్తులు సమర్పించాలని ప్రిన్సిపాల్ కోరారు. రిజర్వేషన్ ప్రకారం సీట్ల కేటాయింపు ఉంటుందని,ఎక్కువ దరఖాస్తులు వస్తే లాటరీ పద్ధతిలో సీట్లు కేటాయింపు ఉంటుందని తెలిపారు.

మరోసారి ఆశీర్వదించండి

- పట్టణం 16వ వార్డులో ఎన్నికల ప్రచారం
- చీరాల ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేశ్



వార్డులో ఎన్నికల ప్రచారం చేస్తున్న అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేశ్

చీరాల టౌన్: చినబొంబాయిగా పేరుగాంచిన చీరాలలోని వ్యాపారులందరికీ అన్ని విధాలా అండగా ఉంటున్నామని వైఎస్సార్ సీపీ చీరాల అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేశ్ పేర్కొన్నారు. మంగళవారం చీరాల పట్టణంలోని 16 వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డులోని ప్రతి కుటుంబాన్ని, అన్ని వ్యాపార దుకాణాలు, అపార్టుమెంట్లకు వెళ్లి కలిశారు. సీఎం జగన్ సారథ్యంలోని వైఎస్సార్ సీపీ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల బ్రోచర్లను అందించి ఓట్లను అభ్యర్థించారు. సుపరిపాలన, అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేసిన సీఎం జగనన్నకు అండగా నిలవాలని కోరారు. మే13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వ్యాపారులు వైఎస్సార్ సీపీకి ఓటేయాలని కోరారు. గడిచిన ఐదేళ్ల కాలంలో చీరాలలో శరవేగంగా అభివృద్ధి మార్కు కనిపించిందన్నారు. వివాదాలు, ఘర్షణలకు తావులేకుండా ప్రశాంత వాతావరణాన్ని నియోజకవర్గంలో కల్పించామన్నారు. వ్యాపారస్తులు స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకునేలా అండగా నిలిచామన్నారు. అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి మళ్లీ కొన సాగాలంటే సీఎంగా జగనన్నను, ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా నందిగం సురేశ్ కు విజయమందించాలని కోరారు. మాజీ ఎంపీ చిమటా సాంబు, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కౌన్సిలర్లు గుంటూరు ప్రభాకర రావు, మహిళా విభాగం అధ్యక్షురాలు, మున్సిపల్ కౌన్సిలర్ గోలి స్వాతి, చీమకుర్తి బాలకృష్ణ, గుంటూరు మాధవరావు, సుబ్బారావు, లీలాధర్ పార్టీలోని వివిధ విభాగాల నాయకులు, గృహ సారథులు, సచివాలయాల కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అత్యధిక మెజారిటీకి కృషి చేయండి

- ఎమ్మెల్యే కోన రఘుపతి.
- కార్యకర్తలకు దిశానిర్దేశం



దుండివారిపాలెంలో కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే కోన రఘుపతి

కర్లపాలెం: ఈనెల 13న జరగనున్న ఎన్నికలలో వైఎస్సార్ సీపీకి అధిక మెజార్టీ వచ్చేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని బాపట్ల అసెంబ్లీ వైఎస్సార్ సీపీ అభ్యర్థి కోన రఘుపతి అన్నారు. మంగళవారం దుండివారిపాలెంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశంలో రఘుపతి మాట్లాడుతూ గ్రామాలలో వార్డుల వారీ ఓటింగ్ పై దృష్టి పెట్టాలన్నారు. ప్రజలంతా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసేలా కృషి చేయాలన్నారు. జగనన్నను ముఖ్యమంత్రిని చేసేందుకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అంకిత భావంతో పనిచేయాలని కోరారు. తటస్థులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించటం ద్వారా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసేలా కృషి చేసి ఆధిక్యత వచ్చేలా చూడాలని కోరారు.

నిర్భయంగా ప్రచారంలో పాల్గొనవచ్చు

రాజీనామాలు చేసిన వలంటీర్లు నిర్భయంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన వచ్చని, వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. జిల్లా అభివృద్ధి కోసం తనను ఎమ్మెల్యేగా ఎంపీగా నందిగం సురేశ్ ను గెలిపించాలని కోన రఘుపతి కోరారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ కర్లపాలెం మండల అధ్యక్షుడు యల్లావుల ఏడుకొండలు, యాజలి సర్పంచ్ నాదెండ్ల భాను ప్రసాద్, నాయకులు, పులుగు మునిరెడ్డి, గురపుసాల జగ్గయ్య, కేసాని భావన్నారాయణ, అక్కల శ్రీనివాసరెడ్డి, కేసాని వరప్రసాద్, కారంకి ప్రసాద్, పేరాల వెంకటసురేష్, మరుప్రోలు శివారెడ్డి, దొంతిరెడ్డి శివారెడ్డి, చిక్కాల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని మహిళ మృతి

చీరాల రూరల్: రైలు ఢీకొని గుర్తు తెలియని మహిళ మృతి చెందిన ఘటన మంగళవారం రాత్రి చీరాల రైల్వే స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. జీఆర్పీ ఎస్సై సీహెచ్ కొండయ్య వివరాల మేరకు.. రైల్వే స్టేషన్ చెంత మూడో నంబర్ ప్లాట్‌ఫామ్ ను ఓ మహిళ దాటుతుండగా తమిళనాడు ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదవశాత్తు ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆమె అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై చెప్పారు. మృతురాలి వయస్సు 50 సంవత్సరాలు ఉంటాయని, ఆమె గురించి ఎలాంటి సమాచారం లభించలేదని చెప్పారు. పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని చీరాల ప్రభుత్వాసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతురాలి ఆచూకి ఎవరికైనా తెలిసినట్లయితే జీఆర్పీ ఎస్సై 94406 27646 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు.

2.5 ఎకరాల్లో అరటితోట దగ్ధం



బల్లికురవ: మండలంలోని కొప్పరపాలెం సమీపంలో మంగళవారం 2.5 ఎకరాల్లో అరటితోట అగ్నికి ఆహుతైంది. స్థానికుడైన వాకా వెంకటేశ్వరరెడ్డి సోమవరప్పాడు ఎర్రకొండ వద్ద రెండేళ్ల క్రితం 2.5 ఎకరాల్లో అరటి సాగు చేపట్టారు. పూత పిందెతో కాయదశకు చేరుకున్న తరుణంలో తోట కాలిపోయింది. పథకం ప్రకారమే మధ్యాహ్న సమయంలో తోటకు నిప్పుపెట్టారని బాధిత రైతు ఆరోపించాడు. ఆరుగాలం కష్టంచి పండిచిన పంట కాలి బూడిదైందని, రూ.4 లక్షల మేర నష్టం వాటిల్లిందని వాపోయాడు. మండల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బ్రహ్మారెడ్డి స్థానిక నేతలు బాధిత రైతును కలిసి ప్రమాద వివరాలు తెలుసుకున్నారు.

ఎన్నికల్లో సూక్ష్మపరిశీలకులది కీలకపాత్ర

ఎన్నికల పరిశీలకులు పరిమళ సింగ్

బాపట్ల : ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకులు అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళ సింగ్ సూచించారు.పట్టణంలోని వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో సూక్ష్మ పరిశీలకుల శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గత ఎన్నికల్లో పనిచేసిన అనుభవం ఉన్నప్పటికీ సూక్ష్మ పరిశీలకులు మరింత శిక్షణ పొందాలన్నారు. విధుల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాలపై పూర్తిస్థాయిలో సూక్ష్మ పరిశీలకులతో నిఘా ఉంచాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. జిల్లా వ్యాప్తంగా 337 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలన్ని 284 ప్రాంతాల్లో ఉండగా వెబ్ క్యాస్టింగ్, వీడియోగ్రఫి ఏర్పాటు చేశామన్నారు. ఈనెల తొమ్మిదో తేదీన మరోసారి శిక్షణ ఉంటుందన్నారు. 12న పంపిణీ కేంద్రాల వద్దకు చేరుకుని సిబ్బందితో కలిసి పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు ఖాజన్ సింగ్, జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఎల్ డి ఎం శివకృష్ణ, ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ ఆఫీసర్ ఏపీ ఎంఐపి పిడి బి.వి.రమణ పాల్గొన్నారు.

జగన్ చేసేదే చెప్తాడు

- ఆసరా, చేయూత గొప్ప పథకాలు
- ఎన్నికల ప్రచారంలో అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ

పర్చూరు (చినగంజాం): సీఎం జగన్ మోహన్‌రెడ్డి చేసేదే చెప్తాడు.. చెప్పిందే చేస్తాడని పర్చూరు అసెంబ్లీ వైఎస్సార్ సీపీ అభ్యర్థి యడం బాలాజీ అన్నారు. మంగళవారం మండలంలోని చెన్నుబొట్ల వారిపాలెం, శ్యామలవారిపాలెం, గోరంట్ల వారిపాలెం, ఎడారిపల్లి, గన్నెపూడి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, గ్రామ ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. చర్చి, గణపతి ఆలయంలో ప్రార్థనలు, నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రచార రథంపై ఆయా గ్రామాల్లో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి తాజా మేనిఫెస్టో పై వివరించారు. జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితే ఆసరా, చేయూత పథకాలు మళ్లీ కొనసాగుతాయన్నారు. ఎస్సీ, ఎస్టీ బీసీలకు మాత్రమే కాకుండా అగ్రవర్ణాల మహిళలకూ ఆసరా పథకాన్ని వర్తింపజేసిన ఘనత జగన్ మోహన్‌రెడ్డిదన్నారు. సంక్షేమ పథకాలు మళ్లీ అమలు కావాలంటే జగన్ ముఖ్యమత్రి కావాలన్నారు. మరోసారి ఫ్యాన్ గుర్తుకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకా ఆనందకుమారి, మండల కన్వీనర్ కఠారి అప్పారావు, మాజీ ఎంపీపీ కోట హరిప్రసాద్, నాయకులు తులసి శివనాగేశ్వరరావు, కుక్కపల్లి నాగేశ్వరరావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మైలా చిన్న నాగేశ్వరరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కట్టా రత్నరాజు, కూరాకుల ఇస్సాక్, చెరుకూరు సర్పంచ్ పేరం సుబ్బారావు, సచివాలయ కన్వీనర్ తెలగతోటి విజయరత్నం, కొట్టే ప్రభుదాసు, తెలగతోటి ఆదాం, భాగ్యరాజు, గద్దె పీటర్ పాల్, షేక్ కాలేషా తదితరులు పాల్గొన్నారు.



పర్చూరులో ప్రచార రథంపై నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ

10 వేల మంది రౌడీషీటర్లపై బైండోవర్

- ఎన్నికలకు పటిష్ట బందోబస్తు
- జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

పర్చూరు (చినగంజాం): ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. 10 వేల మంది అనుమానిత రౌడీ షీటర్లపై ఇప్పటికే బైండోవర్ కేసుల నమోదు చేసినట్లు చెప్పారు. మంగళవారం పర్చూరులోని బీఏఆర్ జూనియర్ కళాశాలలో ఈవీఎంలు భద్రపరచిన స్ట్రాంగ్ రూములను ఎస్పీ పరిశీలించారు. ఇందిరా కాలనీలోని పోలింగ్ కేంద్రాలతో పాటు అన్నం ట్లవారిపాలెం చెక్‌పోస్టుని పరిశీలించారు. అనంతరం స్థానిక పోలీసు స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎక్కువ అలజడులు జరిగే ప్రాంతాల్లో సరిహద్దు భద్రతా దళాలతో ప్రత్యేక నిఘా వేశామన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఎస్పీ వెంట బాపట్ల డీఎస్పీ మురళీకృష్ణ, పర్చూరు సీఐ సీతారామయ్య, పర్చూరు ఎస్ఐ రమేశ్ ఉన్నారు.



స్ట్రాంగ్ రూం వద్ద సిబ్బందికి సూచనలిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

ధైర్యంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

- స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరగాలి
- ఎన్నికల పరిశీలకులు పరిమళ సింగ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళ సింగ్

బాపట్ల : ప్రజలు ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళ సింగ్ తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న అభ్యర్థులతో మంగళవారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. పరిమళ సింగ్ మాట్లాడుతూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరపడానికి ఎన్నికల కమిషన్ పనిచేస్తుందన్నారు. ప్రశాంత వాతావరణంలో ఓటు వినియోగించుకునేలా ప్రతి ఒక్కరూ చొరవ చూపాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి ఒక్కరికి అమలవుతుందనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులకు చిహ్నాల కేటాయింపు జరిగిందన్నారు. కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సి-విజిల్‌లో నమోదయ్యే ఫిర్యాదులపై సత్వరమే చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎన్నికలు సామరస్యంగా జరగడానికి బరిలో ఉన్న అభ్యర్థులంతా సహకరించాలన్నారు.

సిద్ధంగా ఈవీఎంలు : రంజిత్ బాషా

మే 13న ఎన్నికల నిర్వహణ నిమిత్తం ఈవీఎం యంత్రాలు సిద్ధంగా ఉన్నాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రంజిత్ బాషా అన్నారు.


ఎన్ఐసి సాఫ్ట్‌వేర్ ద్వారా మే ఒకటో తేదీన రెండో దశ రాండమైజేషన్ నిర్వహిస్తామన్నారు. అభ్యర్థుల సమక్షంలోనే పారదర్శకంగా ఆయా పోలింగ్ కేంద్రాలకు యంత్రాలను కేటాయిస్తామ న్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్, సూక్ష్మ పరిశీలకులను నియమించా మన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలను అభ్యర్థులు పరిశీలించవచ్చన్నారు. 11,142 పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులు వచ్చాయని, హోమ్ ఓటింగ్ కోసం 85 సంవత్సరాలు దాటిన వద్దులు, దివ్యాంగుల నుంచి 1,137 దరఖాస్తులు అందాయన్నారు. వారికి నిర్ణయించిన తేదీలలో ఫెసిలిటేషన్ కేంద్రాల వద్ద ఓటింగ్ జరుగుతుందన్నారు. కుల, మతం పేరుతో ఓటర్లను ప్రలోభపెట్టేలా అభ్యర్థులు ప్రచారాలు చేయరాదని స్పష్టం చేశారు. అభ్యర్థుల ప్రచారాలు, ఖర్చులపై నిఘా ఉంటుందన్నారు. పార్లమెంట్ నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థులు రూ.95 లక్షలకు మించి ఖర్చు చేయరాదన్నారు. అభ్యర్థులు నిర్వహించే ప్రచారాలు, ర్యాలీలు, సభలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి అని జిల్లా ఎస్పీ రకుల్ జిందాల్ అన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు కాజన్ సింగ్, ఎన్నికల వ్యయ పరిశీలకులు అరుణ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, నోడల్ అధికారి హరికృష్ణ, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

భారీగా తెలంగాణ మద్యం స్వాధీనం

నగరంపాలెం: ఎన్నికల్లో తెలంగాణ మద్యం సీసాలను అధిక ధరలకు విక్రయించి, సొమ్ము చేసుకోవాలని భావించిన ఓ ముఠా గుట్టును ఎస్ఈబీ(సెబ్) ప్రత్తిపాడు స్టేషన్ పోలీసులు ఛేదించారు. ఇద్దరిని అరెస్ట్ చేసి, సుమారు రూ.8.03 లక్షల ఖరీదైన 6,376 సీసాలు, ఒక మినీ ట్రక్ ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ జిల్లా ఏఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయ(డీపీఓ) ఆవరణలో మంగళవారం సెబ్ సూపరింటెండెంట్ ఎల్.రంగారెడ్డి, ఏఎస్ ఎస్.కృష్ణకిషోర్‌రెడ్డి, సీఐలు విజయకుమార్ (గుంటూరు-1), లత (గుంటూరు-2), ప్రత్తిపాడు ఎస్ఐ సీహెచ్.మాధవితో కలసి మంగళవారం విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. సోమవారం రాత్రి వట్టిచెరుకూరు మండలం అనంతవరప్పాడు గ్రామ పరిధిలో శ్రీ పోలేరమ్మ గుడి వద్ద సెబ్ ప్రత్తిపాడు ఎస్ఐ సీహెచ్ మాధవి, సిబ్బందితో వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఓ మినీ ట్రక్ ఆటోలో సోదాలు చేశారు. అందులో 180(ఎం.ఎల్) తెలంగాణ మద్యం సీసాలను(ఎన్‌డీపీఎల్) గుర్తించారు. 133 అట్టపెట్టెల్లో ఉన్న మద్యం సీసాలు టమాటాల కింద భద్రపరిచినట్లు వెల్లడైంది. దీంతో గుంటూరు నగరాలులోని సరస్వతికాలనీకి చెందిన పాలెం రామమోహన రావు, రెడ్డిపాలెంలో ఉంటున్న పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం కొత్తపాలెం గ్రామ వాసి గోసుల శ్రీనుని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నేరం రుజువు కావడంతో ఇద్దరిని అరెస్ట్ చేసి, సుమారు రూ.8.03 లక్షల ఖరీదైన 6,376 మద్యం సీసాలు, మినీ ట్రక్ ఆటోను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మరో ఇద్దర్ని త్వరలో పట్టుకుంటామని ఏఎస్పీ చెప్పారు.


ఈ కేసులో ఏ1 పాలెం రామమోహన్‌రావు ఇతర రాష్ట్రాల నుంచి ఎన్‌డీపీఎల్ మద్యం తీసుకొచ్చిన కేసుల్లో నిందితుడు. అతడిపై గుంటూరు-1, 2, మంగళగిరి సెబ్ స్టేషన్లల్లో కేసులు ఉన్నాయి. అతను రానున్న ఎన్నికల్లో తక్కువ వ్యవధిలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చునని తుళ్ళూరు మండలం దొండపాడు గ్రామ వాసైన పెనుమాక పూర్ణచంద్రరావు దృష్టికి తీసుకొచ్చాడు. దీంతో పూర్ణచంద్రరావు అతడికి డబ్బులు అందజేశాడు. ఇక రామ మోహనరావు, డ్రైవర్ శ్రీను కలసి తెలంగాణలో హనుమంతరావుని సంప్రదించి నగదు చెల్లించారు. హనుమంతురావు ఎస్ఆర్ వైన్స్ దుకాణంలో 180 ఎం.ఎల్ మద్యం సీసాలను 133 అట్టపెట్టెల్లో తీసుకుని రామమోహనరావు, శ్రీనులకు అప్పగించారు. దీంతో వారిద్దరూ కలిసి పూర్ణచంద్రరావుకు అప్పగించేందుకు ప్రత్తిపాడు వైపు బయలుదేరారు. ఈలోగా మద్యం సీసాల ట్రక్ ఆటోను చాకచాక్యంగా పట్టుకున్నారు. కేసులో ప్రతిభ చూపిన సెబ్ ప్రత్తిపాడు ఎస్ఐ మాధవి, సిబ్బందిని అభినందించారు. ఎస్ఐ తులసి పాల్గొన్నారు.

వైభవంగా పోలేరమ్మ అమ్మవారి తిరునాళ్లు



నూతలపాడులో శిడిమాను ఊరేగింపు నిర్వహిస్తున్న గ్రామ ప్రజలు

చీరాల/చినగంజాం: పేరాల హరిప్రసాద్‌నగర్, పర్చూరు మండలంలోని నూతలపాడు గ్రామంలో మంగళవారం పోలేరమ్మ అమ్మవారి వార్షికోత్సవ తిరునాళ్లు అంగరంగ వైభవంగా నిర్వహించారు.



చీరాలలో శిడిమాను ఉత్సవంలో భక్తులు..

సంక్షేమపాలన జగనన్నతోనే సాధ్యం



గ్రామస్తులతో మాట్లాడుతున్న హనిమిరెడ్డి

- అద్దంకి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి హనిమిరెడ్డి

అద్దంకి రూరల్: సంక్షేమపాలన జగనన్నతోనే సాధ్యమని అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి అద్దంకి మండలంలోని కొటికలపూడి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ జగనన్న అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామంలోని సమస్యలు తెలుసుకున్నారు. రోజురోజుకూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి పెరుగుతున్న ఆదరణ చూసి కూటమి నాయకులకు నిద్రపట్టడం లేదన్నారు. జగనన్న మేనిఫెస్టోను ప్రజలందరు ఆమోదించారన్నారు. అద్దంకి ప్రజలు తనను కుటుంబ సభ్యుడిగా ఆదరిస్తున్నారన్నారు. జగనన్నను ముఖ్యమంత్రిని చేసేందుకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అంకిత భావంతో పనిచేయాలని కోరారు. తటస్థులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించటం ద్వారా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసేలా కృషి చేసి ఆధిక్యత వచ్చేలా చూడాలని కోరారు. అద్దంకి అసెంబ్లీ అభ్యర్థిగా తనను, పార్లమెంట్ అభ్యర్థిగా నందిగం సురేష్‌ను ఫ్యాన్‌గుర్తుపై బటన్ నొక్కి ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చిన్నారులను ఎత్తుకున్న హనిమిరెడ్డి

మంగళాద్రి.. కృష్ణా నదీతీర ప్రాంతం. చారిత్రక ప్రాంతం.. ఉండవల్లి గుహలతో పాటు శ్రీలక్ష్మీనృసింహుని విశ్వదర్శనంతో ఈ ప్రాంతం పునీతమైంది. పాడిపంటలతో ధాన్యగారంగా పేరొందిన భూమి. రాజకీయ ఉద్దండులను అందించిన గడ్డ ఇది. జాతీయోద్యమంలోనూ భాగస్వామ్యం ప్రత్యేకత. జాతీయవాదులకు కొదవ లేదు. నాస్తికత్వానికి నాంది పలికిన కేంద్రం. అభ్యుదయ భావాలకు బాట ఏర్పరిచిన ప్రాంతం. రాజకీయ చట్రంలో ప్రత్యేక స్థానం. అన్ని పార్టీలను కవ్వించేగలిగే విజ్ఞత కలిగిన ఓటర్లున్నా నియోజకవర్గం అదే మన మంగళగిరి. –తాడేపల్లిరూరల్



శ్రీ లక్ష్మీ నరసింహస్వామి రథోత్సవం(ఫైల్)

చేనేత సింగారం

నృసింహుని విశ్వదర్శనం

• జాతీయస్థాయిలో గుర్తింపు • వైద్యానికి ప్రసిద్ధి • కృష్ణా తీరానికి మకుటాయమానంగా మంగళాద్రి

మన పూర్వీకులు ఇలా..

మంగళగిరి, గుంటూరు జిల్లాలోని విజయవాడ నగరంలో దక్షిణ దిక్కున ఉంది. గుంటూరుకు ఉత్తరాన జాతీయ రహదారి వెంబడి ఉంది. మంగళగిరి సా.శ.పూ. 225 నాటికే ఉన్నట్లు తెలుస్తోంది. సా.శ.పూ. 225 వరకు పాలించిన ఆంధ్ర శాతవాహనుల రాజ్యంలో మంగళగిరి ఒక భాగం. సా.శ. పూర్వం 300 ఇక్ష్వాకులు పరిపాలించారు. సా.శ. 630 నుంచి చాళుక్యుల ఏలుబడి సాగింది. 1182 నాటి పలనాటి యుద్ధం తరువాత మంగళగిరి కాకతీయుల పాలనలోకి వచ్చింది. 1353లో కొండవీడు రాజధానిగా రెడ్డి రాజులు పరిపాలించారు. 1424లో కొండవీడు పతనం చెందాక, మంగళగిరి గజపతుల ఏలుబడిలో వచ్చింది. 1515లో శ్రీకృష్ణ దేవరాయలు గజపతులను ఓడించిన తరువాత మంగళగిరి విజయనగ రాయల ఆధీనం అయింది. 1565లో జరిగిన తళ్లికోట యుద్ధంతో విజయనగర రాజ్య పతనం పరిపూర్ణమైన తరువాత మంగళగిరికి గోల్కొండ కుతుబ్‌షాహీలు ప్రభువులయ్యారు. 1750 నుంచి 1758 వరకు ఫ్రెంచి పాలనలోను, 1758 నుంచి 1788 వరకు నిజాం పాలనలో ఉంది. 1788 సెప్టెంబర్ 18న హైదరాబాద్ నవాబు అయిన నిజాం అలీఖాన్ గుంటూరును బ్రిటీష్ వారికి ఇచ్చేశాడు. బ్రిటీష్ వారు వాసిరెడ్డి వెంకట్రాది నాయుడును ఈ ప్రాంతానికి జమీందారుగా నియమించారు. ఆయన లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి గోపురం నిర్మింపజేశాడు. 1788 నుంచి 1794 వరకు ఈస్ట్ ఇండియా కంపెనీ వారి సర్క్యూట్ కమిటీ మంగళగిరిని పాలించింది. 1859లో గుంటూరు జిల్లా, కృష్ణా జిల్లాతో ఏకమై, మళ్లీ 1904 జనవరి 10న విడివడి ప్రత్యేక జిల్లాగా రూపొందింది.



మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం

మంగళగిరి నియోజకవర్గ స్వరూపం

ప్రస్తుత మంగళగిరి నియోజకవర్గం 17 కిలో మీటర్ల మేర విస్తరించి ఉంది. ప్రకాశం బ్యారేజ్ ఒక వైపు తాడేపల్లి ఉంటే మరోవైపు విజయవాడ ఉంటోంది. నియోజకవర్గం చుట్టూ హద్దులు తెనాలి, తాడికొండ, పొన్నూరు, గుంటూరు, విజయవాడ సెగ్మెంట్‌లు ఉన్నాయి. నియోజకవర్గంలో 1952లో మంగళగిరి మండలం, తాడేపల్లి మండలాలు మాత్రమే ఉండేవి. 1969లో మంగళగిరిని మున్సిపాలిటీగా ప్రకటించారు. అనంతరం నియోజకవర్గాన్ని పునరుద్ధరించగా దుగ్గిరాల మండలాన్ని 2008వ సంవత్సరంలో చేర్చారు. 2009లో తాడేపల్లి మున్సిపాలిటీగా ఏర్పడింది. మంగళగిరి, తాడేపల్లి, దుగ్గిరాల మండలాలు ఉండేవి. 2014 ఎన్నికల అనంతరం మంగళగిరి, తాడేపల్లి మున్సిపాలిటీలతో రూరల్ ప్రాంతాల్లో ఉన్న గ్రామాలను కలిపి మంగళగిరి– తాడేపల్లి కార్పొరేషన్‌గా ఏర్పాటు చేశారు.

వైఎస్సార్ సీపీకి వరుస విజయాలు

కాంగ్రెస్‌కు, వైఎస్సార్ సీపీకి వరుసగా విజయాలను అందజేశారు. మంగళగిరి తొలిసారిగా 1952లో ఏర్పడి ఎన్నికలు నిర్వహించారు. మొత్తం 15 సార్లు ఎన్నికలు జరగ్గా, కాంగ్రెస్ పార్టీ ఆరు సార్లు, సీపీఐ మూడు సార్లు, సీపీఎం ఒకసారి, జనతాపార్టీ ఒకసారి, టీడీపీ రెండు సార్లు, వైఎస్సార్ సీపీ ఒకసారి విజయం సాధించాయి. డాక్టర్ ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు 1983లో ఒకసారి 1985లో మరొకసారి గెలుపొంది వైద్యశాఖమంత్రిగా చేశారు. 1952, 1962, 1972 సంవత్సరాల్లో సీపీఐ గెలుపొందింది. కాంగ్రెస్ పార్టీ 1967, 1989, 1995, 1999, 2004, 2009లో గెలుపొందింది. జనతాపార్టీ 1978లో గెలుపొందింది. 1994లో టీడీపీ– సీపీఎం పొత్తులో సీపీఎం గెలుపొందింది. అలాగే 2014, 2019లో వైఎస్సార్ సీపీ గెలుపొందింది.

నియోజకవర్గ ప్రత్యేకతలు

- చేనేత వస్త్రాలకు ప్రసిద్ధి. ఇక్కడ చీరలకు దేశవ్యాప్తంగా పేరుంది. ఎంతోమంది విదేశీయులు చేనేత వస్త్రాలు కొనుగోలు చేసేందుకు మంగళగిరి సందర్శిస్తుంటారు. చేనేత వస్త్రాలను దేశదేశాలకు ఎగుమతి చేస్తున్నారు.
- మంగళగిరిలో కొండ కింద శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కొండపైన గండాలయ్య స్వామి వేంచేసి యున్నారు. దేశవిదేశాల నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు.
- ఉండవల్లిలో అనంత పద్మనాభస్వామి గుహలు, పురాతన గుహలు, ప్రకాశం బ్యారేజ్
- ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం కేంద్రం ఎయిమ్స్ హాస్పిటల్‌ను ఏర్పాటు చేసింది. ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాల ఉంది.
- ఇక్కడ మెడికల్ కాలేజీ, నర్సింగ్ చేసేందుకు కాలేజీలు, మూడు ప్రముఖ యూనివర్సిటీలున్నాయి.



మగ్గంపై చేనేత కార్మికుడు

మంగళగిరి నియోజవకర్గంలో 2019 నుంచి వివిధ పథకాల లబ్ధి

పథకం పేరు	లబ్ధిదారుల సంఖ్య	లబ్ధి రూపాయల్లో
జగనన్న అమ్మ ఒడి	33,686	505290000
జగనన్న విద్యాదీవెన	19,630	294450000
జగనన్న వసతి దీవెన	15,395	261715000
వైఎస్సార్ రైతు భరోసా	23,973	323635500
డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా	7,594	13,55,56,165
వైఎస్సార్ సున్నా వడ్డీ పంటరుణాలు(రైతులు)	6,808	1,91,77,443
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	9,718	10,13,41,430
వైఎస్సార్ పెన్షన్ కానుక	51,921	155763000
వైఎస్సార్ చేయూత	20,818	390337500
వైఎస్సార్ సున్నా వడ్డీ	61,443	16,68,43,199
వైఎస్సార్ కాపునేస్తం	3,602	54030000
వైఎస్సార్ ఈ బీ సీ నేస్తం	2,699	40485000
డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	8,456	7,33,76,503
హౌసింగ్(లబ్ధిదారులకు నేరుగా చెల్లింపులు)	2,535	25,79,90,816
వైఎస్సార్ బీమా	1,036	103600000
వైఎస్సార్ వాహన మిత్ర	2,845	28450000
వైఎస్సార్ నేతన్న నేస్తం	602	14448000
జగనన్న తోడు (వడ్డీ)	5,176	24,21,007
ఇతర పథకాలు		
జగనన్న చేదోడు		
(రజకులు, టైలర్లు, నాయీ బ్రాహ్మణులు)	1,474	1474000
డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	14,160	64,81,49,769
వైట్‌కార్డు హోల్డర్లకు ప్రత్యేక కోవిడ్‌సహాయం	85,464	8,60,12,000
వైఎస్సార్ ఆసరా	48,828	183,16,80,149
వైఎస్సార్ మత్స్యకార భరోసా	139	1390000
అగ్రిగోల్డ్ వైఎస్సార్ లా నేస్తం		
వైఎస్సార్ కళ్యాణమస్తు / షాదీ తోఫా	79	790000
అర్చకులు/ఇమాంలు/పాస్టర్లకు సాయం		
ప్రత్యక్ష నగదు బదిలీ		
ఇంటి స్థలాలు(భూ సేకరణ, అభివృద్ధి)	3,188	801,00,40,000
జగనన్న విద్యాకానుక	14,278	171336000
విద్యార్థులకు ట్యాబ్‌లు	891	95,65,112
జగనన్న తోడు రుణాలు	3,142	6,02,29,760
జగనన్న గోరుముద్ద	14,886	15,02,34,910
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	21,364	39,95,59,734



మంగళగిరి నియోజకవర్గంలో ప్రస్తుతం ఓట్లు		
పురుషులు 1,40,660	ఇతరులు 13	
మహిళలు 1,51,759	మొత్తం 2,92,432	



పొన్నూరు పట్టణం ఏరియల్ వ్యూ



చారిత్రక నగరి..

స్వర్ణపురి

- చారిత్రాత్మక ప్రాంతం పొన్నూరు
- ఆధ్యాత్మిక కేంద్రాలకు నెలవు
- రాజకీయ చైతన్య కేంద్రం
- వైఎస్సార్ సీపీ హయాంలో అభివృద్ధిలో ముందడుగు
- వివిధ సంక్షేమ పథకాల ద్వారా నియోజకవర్గంలో లబ్ధిదారులకు నేరుగా అందిన రూ.167.98 కోట్లు

పొన్నూరు: పొన్నూరు గుంటూరు జిల్లాలో గుంటూరు నగరానికి దక్షిణాన 31కి.మీ. దూరంలోని ఒక చారిత్రక పట్టణం. పొన్నూరుకు ఘనమైన చారిత్రక నేపథ్యం ఉంది. పూర్వం పొన్నూరు స్వర్ణపురి(బంగారు పురం)గా పిలవబడేది. తర్వాత తమిళరాజుల పరిపాలనలోకి వెళ్లడంతో స్వర్ణపురిని పొన్ను + ఊరు పొన్నూరుగా పిలవడం ప్రారంభించారు. కాలక్రమంలో ఇదే స్థిరపడింది. పొన్నూరు నియోజకవర్గంలో పెదకాకాని మండలంలో 10 గ్రామాలు, చేబ్రోలు మండలంలో 11 గ్రామాలు, పొన్నూరు పట్టణంలో 31 వార్డులు, పొన్నూరు మండలంలో 29 గ్రామాలు ఉన్నాయి.

భౌగోళిక స్వరూపం..

గుంటూరు జిల్లాలోని ప్రధాన పట్టణం పొన్నూరు. చందోలుకు వెళ్లే రహదారి ఆగ్నేయంగా వెళ్లి నిడుబ్రోలుకు వస్తుంది. మున్సిపాలిటీ, తెనాలి రెవెన్యూ డివిజన్ పరిధిలోని పొన్నూరు మండల ప్రధాన కేంద్రం.

సందర్శన ప్రదేశాలు..

పొన్నూరు పట్టణంలోని వీరాంజనేయ స్వామి ఆలయం, సాక్షి భావన్నారాయణ స్వామి ఆలయాలు ఎంతో ప్రసిద్ధిగాంచాయి. భావన్నారాయణ స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా రథోత్సవం జరుగుతుంది. పెదకాకాని మండలంలో బాజీబాబా దర్గా, క్రిస్టియన్ తోట, కల్వరి టెంపుల్, చేబ్రోలు మండలంలో దేశంలోనే ఏకైక బ్రహ్మగుడి ఉన్నాయి.

రవాణా వ్యవస్థ..

జిల్లా కేంద్రమైన గుంటూరు నుంచి బాపట్ల, చీరాల వెళ్లే మార్గంలో ప్రధాన కేంద్రంగా పొన్నూరు ఉంది. పొన్నూరు–రేపల్లె రహదారి చందోలు వద్ద జాతీయ రహదారి 216 ను కలుపుతుంది . రాష్ట్ర ప్రభుత్వం సమీపంలోని పట్టణాలు, గ్రామాలకు బస్సు సేవలను నిర్వహిస్తుంది. సమీప రైల్వేస్టేషన్ నిడుబ్రోలు.

ఆర్థిక వ్యవస్థ..

సమీప గ్రామాలకు ముఖ్యమైన పట్టణం పొన్నూరు. పట్టణం చుట్టుపక్కల ఉన్న గ్రామీణ ప్రాంతాలు ఎక్కువగా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నాయి. వరి సాగు అధికంగా ఉండగా ఇతర పంటలలో వేరుశెనగ, పత్తి, తమలపాకులు మొదలైనవి ఉన్నాయి. పట్టణంలో ఇటుక పనితనం, ఫర్నీచర్ తయారీ, చేనేత, ఖాదీ నూలు వడకడం, రైస్ మిల్లులు వంటి అనేక ఇతర ఆర్థిక పరిశ్రమలు, వృత్తులు ఉన్నాయి. పరిశ్రమల్లో సంగం డెయిరీ, టుబాకో కంపెనీలు, బ్రిక్స్ కంపెనీలు, వాటర్ బాటిల్స్ తయారీ కంపెనీలు, రైస్ మిల్లులు, ఇతరత్రం అనేకం ఉన్నాయి.

పట్టణ ప్రముఖులు

స్వాతంత్య్ర సమరయోధులు, మాజీ కేంద్ర మంత్రి ఎన్‌జీ రంగా, మాజీ కేంద్రమంత్రి పాములపాటి అంకినీడు ప్రసాదరావు, చేనేత ఉద్యమ నాయకులు ప్రగడ కోటయ్య. కేంద్ర కేబినెట్ కార్యదర్శి పదవిని నిర్వహించిన తొలి తెలుగు ఐఏఎస్ అధికారి టి.ఆర్.ప్రసాద్ పొన్నూరుకు చెందినవారే.

పొన్నూరు మున్సిపాలిటీ..

గ్రేడ్– 2 మున్సిపాలిటీగా 1964 సంవత్సరంలో వర్గీకరించబడి పొన్నూరు స్థాపితమైంది. పొన్నూరులో 31 వార్డులు ఉన్నాయి. పట్టణం కృష్ణానది నుంచి నీటిని పొందుతుంది. పట్టణంలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రులు ఉన్నాయి, వీటిలో క్లినిక్‌లు, నర్సింగ్ హోమ్‌లు, పబ్లిక్ హెల్త్ కేర్ కోసం ప్రభుత్వ ఆసుపత్రి ఉన్నాయి.

పొన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యేలు..

- 1955లో కేఎల్పీ అభ్యర్థి గోవాడ పరంధామయ్య పై సీపీఐ అభ్యర్థి జొన్నలగడ్డ జోషి విజయం
- 1962లో ఎస్‌డబ్ల్యూఏ అభ్యర్థి పాములపాటి బుచ్చినాయుడు చౌదరిపై కాంగ్రెస్ అభ్యర్థి నన్నపనేని వెంకటరావు విజయం
- 1972లో స్వతంత్ర అభ్యర్థి దుప్పలపూడి రంగారావు విజయం
- 1978లో కాంగ్రెస్ అభ్యర్థి నాగేశ్వరరావు గోగినేని విజయం
- 1983, 1985లలో ధూళిపాళ్ల వీరయ్య చౌదరి (టీడీపీ) విజయం
- 1989లో కాంగ్రెస్ అభ్యర్థి చిట్టినేని వెంకటరావు విజయం
- 1994, 1999లలో కాంగ్రెస్ అభ్యర్థి చిట్టినేని ప్రతాప్ బాబు
- 2004లో కాంగ్రెస్ అభ్యర్థి మన్నవ రాజకిశోర్
- 2009లో కాంగ్రెస్ అభ్యర్థి మారుపూడి లీలాధర్ రావు
- 2014లో టీడీపీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్
- 2019లో టీడీపీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్‌పై వైఎస్సార్ సీపీ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య విజయం

ఇతర విశేషాలు..

- ఆసియా ఖండంలోనే అపరాల ఎగుమతిలో ప్రథమ స్థానం.
- పొన్నూరు పట్టణంలో కే.శే. ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి ఇండోర్ స్టేడియం ఉంది.
- నిడుబ్రోలులో ప్రభుత్వ మత్స్య శాఖ ఆధ్వర్యంలో, చేపపిల్లల ఉత్పత్తి కేంద్రం ఉంది.
- పొన్నూరుకు చెందిన ధూళిపాళ్ల రమేష్, రత్నశ్రీ దంపతుల కుమారుడు బాలచంద్రప్రసాద్, స్పెయిన్‌లోని బార్సెలోనాలో నిర్వహించిన చదరంగం పోటీలలో, అంతర్జాతీయ మాస్టర్స్ టైటిల్‌ను గెల్చుకున్నాడు.

మండలాల వారీగా ఓటర్ల వివరాలు

మండలం	పురుషులు	మహిళలు	ఇతరులు
పెదకాకాని	31,176	34,232	2
చేబ్రోలు	28,860	30,685,	3
పొన్నూరు పట్టణం	23,930	26,502	5
పొన్నూరు రూరల్	25,042	26,697	1

పొన్నూరు నియోజకవర్గంలో ఓటర్ల జాబితా

ఓటర్ల వివరాలు

నియోజకవర్గంలో 264 పోలింగ్ కేంద్రాల పరిధిలో

మొత్తం ఓటర్లు 2,27,135

పురుషులు 1,09,008,

స్త్రీలు 1,18,116,

ఇతరులు 11



2019 నుంచి సంక్షేమ పథకాల లబ్ధి వివరాలు..

మొత్తం 92,765 కుటుంబాలలో 84,208 కుటుంబాలకు పథకాలు అందాయి. వాటిలో 1,33,921 లబ్ధిదారులు నేరుగా పథకాలు పొందారు..

పథకం	లబ్ధిదారులు	మొత్తం(రూ.)
ఆసరా	55088	18,79,17,893
అమ్మ ఒడి	28332	8,26,83,000
అమ్మ ఒడి(ఇతరులు)	26453	59,37,000
అర్చకులు	305	6,30,000
చేదోడు	1395	10,60,000
క్రాప్ ఇన్సూరెన్స్	14151	3,75,40,309
ఈబీసీ నేస్తం	3105	8,35,65,000
హౌసింగ్	4627	3,04,03,047
ఇన్‌పుట్ సబ్సిడీ (రైతులు)	26616	6,90,17,820
జగనన్న తోడు (వడ్డీ)	5634	2,27,948
జగనన్న తోడు(రుణాలు)	12907	1,69,90,000
జగనన్న వసతి దీవెన	13552	1,90,13,008
జగనన్న విద్యా దీవెన	16512	7,20,18,572
కల్యాణమస్తు	52	1,40,000
లా నేస్తం	10	60,000
మత్స్యకార భరోసా	21	40,000
పాస్టర్లు	266	20,000
రైతు భరోసా	38164	41,91,52,250
సున్నావడ్డీ పంట రుణాలు	12297	88,33,581
సున్నా వడ్డీ	67782	23295747
వాహన మిత్ర	2394	4030000
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	8236	9307400
ఆరోగ్యశ్రీ	13462	119026088
వైఎస్సార్ బీమా	888	13340000
వైఎస్సార్ చేయూత	17223	4387500
వైఎస్సార్ పింఛన్ కానుక	52869	829184500
		167,98,87,987



వెల్లలూరులోని సచివాలయం



నిడుబ్రోలులోని జగనన్న కాలనీలోని ఇల్లు